## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి






# రైతు భరోసా అందేదెన్నడో ?

- రైతులకు భరోసా పై ఆశలు
- రైతు భరోసా పథకం పై సందిగ్ధత..?
- రబీ కాలం ముగిసినా..!
- రైతు భరోసా వుసే లేదు..?
- గత ప్రభుత్వం యధావిధిగా రైతుబంధు..!
- పెట్టుబడి సాయం కోసం ఎదురుచూపులు..!
- రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో..?

## ఊసే లేని పెట్టుబడి సాయం ..?



**రామారెడ్డి మార్చి 14 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టి సుమారు 2 సంవత్సరాలు దాటిన ఇచ్చిన హామీలు, మేనిఫెస్టో ఆధారంగా, తెలంగాణ ప్రజల కోసం కొన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిన మాట విధితమే..! కానీ దేశానికి అన్నం పెట్టే రైతన్నకు ఒకప్పుడు గత ప్రభుత్వం రైతుబంధు పేరిట సంవత్సరంలో ఖరీఫ్ సీజన్, రబీ సీజన్, రెండు దఫాలుగా రైతులకు ప్రభుత్వం బ్యాంకులలో పెట్టుబడి సాయం డిపాజిట్ చేసేది. కానీ ఇప్పటి ప్రస్తుత పరిస్థితుల దృశ్య కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చేపట్టిన తరుణంలో రబీ కాలం ముగుస్తున్న ప్రస్తుతానికి రైతు భరోసా ఊసే లేదు..? బిక్కుబిక్కు మనీ రైతులు ఎదురుచూస్తున్నరు రైతులు పెట్టుబడి సాయం కోసం వడ్డీ వ్యాపారులను, ప్రైవేట్ వ్యక్తుల నుండి, అనేక నానారకాలుగా అప్పులు తీసుకుంటూన్న తరుణంలో అప్పుల ఊబిలో కురుకు పోయే అవకాశం లేకపోలేదు?

- మిగతా 2లో..

## చిన్నారుల మిస్సింగ్ విషాదం

### చెరువులో ఇద్దరు బాలుర మృతదేహాలు
### శోక సముద్రంలో తల్లిదండ్రులు

2 లో





## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

### ఒక్కరు గైర్హాజరు... కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు 144 సెక్షన్ అమలు

**నిజామాబాద్ రూరల్: మార్చి, 14 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలో పదో తరగతి వార్షిక పరీక్షల తొలి రోజు తెలుగు పరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడిందని మండల విద్యాధికారి (ఎంఈఓ) రాములు తెలిపారు. మండలంలోని నాలుగు

- మిగతా 2లో..



## మేనమామ హత్య కేసులో ఏడుగురు నిందితులకు రిమాండ్

### కత్తులతో దాడి చేసి హత్య...
### పోలీసుల అదుపులో నిందితులు

**నిజామాబాద్ రూరల్: మార్చి, 14 (ప్రజా జ్యోతి)**
ఇందల్వాయి మండలం గౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని లింగాపూర్‌కు చెందిన ఇమ్మడి గోపి హత్య కేసులో ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం... ఈ నెల 11వ తేదీ రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో గౌరారం

- మిగతా 2లో..

# రైతు భరోసా అందేదెన్నడో

రాష్ట్రంలో వానాకాలం ముగిసి, తిరిగి రబీలో రైతు భరోసా పథకం అమలుకు నోచుకోలేదు, రైతులకు పెట్టుబడి రుణాల కోసం ప్రైవేట్ వడ్డీదారులను ఆశ్రయిస్తున్న రైతులు
ప్రస్తుత తరుణంలో రబీ లో సుమారు జిల్లా వ్యాప్తంగా 2.45 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగుతుంది. పెట్టుబడి కోసం అప్పుల పైనే ఆధారపడిన అన్నదాతల పెట్టుబడి సాయంపై సందిగ్ధత? నెలకొంది.

అమలులో జాప్యం ఎందుకో...?

వానాకాలం సీజన్ ముగిసి, రబి సీజన్ పూర్తవుతున్న తరుణం లో రాష్ట్రంలో రైతు పెట్టుబడి పథకం అమలు పై ఇంకా ఈ సీజన్ పై స్పష్టత ప్రభుత్వం ఇవ్వడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.? రైతులు పెట్టుబడి కోసం అప్పులపైనే ఆధారపడుతున్నారు. ప్రైవేట్ వడ్డీదారులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం నేటికీ రైతు భరోసా పథకానికి సంబంధించి పూర్తి విధివిధానాలు ఈ దఫా విడుదల చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

సీజన్ ముగింపు దశకు వచ్చినా..!

రబీ సీజన్ ముగింపు దశకు వచ్చేసినా, రైతులు పెట్టుబడి కోసం ఇంకా ప్రభుత్వ సహాయం పొందలేక ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో రైతుల కు పెట్టుబడి సాయం రెండు సీజన్‌లకు 'రైతు బంధు' పథకం కింద ఒక్క సీజన్ కు ఎకరానికి రూ.5,000 సాయం అందించబడింది. అయితే, ప్రస్తుతం అధికారం చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఎకరానికి ఒక్కో సీజన్‌కు రూ.7,500 సాయం అందిస్తామని ప్రకటించింది.



ఈ హామీ అమలుపై ఇంకా స్పష్టత లేకపోవడంతో రైతులు ప్రైవేట్ వడ్డీదారులను ఆశ్రయించి అప్పులు చేస్తున్నారు. జిల్లాలో దాదాపు అన్ని రకాల పంటలు కలిపి సుమారు 4.60 లక్షల వరకు పంటలు సాగు చేస్తున్నారు. మీరందరూ పెట్టుబడి సహాయం కోసం ఎదురుచూస్తున్నరు.

తక్షణమే నిధులు విడుదల చేయాలి..?

పంటలపై పెట్టుబడి రోజురోజుకు భారమవుతున్న తరుణంలో ప్రభుత్వం స్పందించి రైతులకు పెట్టుబడి సాయం సకాలంలో అందించి వారి ఆర్థిక పురోభివృద్ధిని పెంపొందించాలని ప్రభుత్వం త్వరగ నిధులు విడుదల చేసి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.

# మేనమామ హత్య కేసులో ఏడుగురు నిందితులకు రిమాండ్

గ్రామ శివారులో ఈ ఘటన జరిగింది. లింగాపూర్‌కు చెందిన దగ్గి సతీష్ అనే వ్యక్తికి తన మేనమామ ఇమ్మడి గోపితో గత కొంతకాలంగా కుటుంబ, భూమి మరియు రాజకీయ విభేదాలు ఉన్నాయి. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో ఈ విభేదాలు మరింత తీవ్రరూపం దాల్చాయి.
ఈ నేపథ్యంలో సతీష్ తన స్నేహితులతో కలిసి గోపిని హతమార్చాలని పథకం వేసినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన రోజు గౌరారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గోపి కారు కనిపించడంతో నిందితులు అక్కడ కాపుకాసి ఉన్నారు. గోపి గౌరారం నుంచి లింగాపూర్ వైపు తన బ్రెజ్జా కారులో వెళ్తుండగా, దగ్గి సతీష్ తన ఎంజీ హెటక్టర్ కారుతో ఎదురుగా వెళ్లి ఢీకొట్టాడు.
ప్రమాదం తర్వాత కారులో నుంచి బయటకు వచ్చిన గోపి పారిపోవడానికి ప్రయత్నించగా నిందితులు అతన్ని అడ్డగించి కత్తులతో దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు.
తదుపరి రోజు ఇందల్వాయి పోలీస్ స్టేషన్ సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నిందితులు కారులో నిజామాబాద్ వైపు వెళ్తూ పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నం చేయగా పోలీసులు వెంటాడి వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు నేరాన్ని ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు.
నిందితుల చూపించిన ఆధారాల మేరకు హత్యకు ఉపయోగించిన కమ్మ కత్తి, రక్తపు మరకలు ఉన్న బట్టలు, ఏడుగురు నిందితుల సెల్‌ఫోన్లు, ఒక స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్, నిందితులు ఉపయోగించిన కారులను పంచనామా నిర్వహించి సీజ్ చేసినట్లు తెలిపారు.
ఈ కేసును నిజామాబాద్ ఏసీపీ బి. ప్రకాష్ పర్యవేక్షణలో, డిచ్‌పల్లి సీఐ కె. వినోద్, ఇందల్వాయి ఎస్సై జి. సందీప్ దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో దగ్గి సతీష్, చిన్నరెడ్డి సంతోష్ రెడ్డి, కొండ శ్రీధర్, కొండ రవికుమార్, అల్లకొండ నర్సయ్య, బండోళ్ల దేవేందర్, కోమన్‌పల్లి ప్రశాంత్‌లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.

# చిన్నారుల మిస్సింగ్ విషాదం

కామారెడ్డి ప్రతినిధి మార్చి 14. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి పట్టణంలోని గోసంగి కాలనీలో నివసించే పనేటి శారద తన కుమారుడు సింహాద్రి నరసింహ (10 సంవత్సరాలు) 06.03.2026 తేదీన మధ్యాహ్నం సుమారు 2:00 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని 07.03.2026 తేదీన కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అదే సమయంలో ఆమె అన్న కుమారుడు కొడండం విజయ్ (9 సంవత్సరాలు) కూడా ఇంటి నుండి బయటకు వెళ్లి కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.
ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి పిల్లలను వెతికే చర్యలు చేపట్టారు. అనంతరం దర్యాప్తు మరియు శోధన చర్యలలో భాగంగా కామారెడ్డి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న ఒక చెరువులో ఇద్దరు బాలుర మృతదేహాలు లభ్యమయ్యాయి.
సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
నేర స్థలం వద్ద పరిస్థితులను బట్టి పిల్లలు బావియందు చేపలను పిల్లలు చాపలు పడుతూ ప్రమాదవశాత్తు జారీ చనిపోయినట్లుగా కనబడుతుంది .
బావి వద్ద చేపలు పట్టుటకు ఉపయోగించే జాలి మరియు జారీపడినట్టుగా స్పష్టమైన ఆధారాలు లభించినవని పోలీసులు తెలిపారు.

# రెంజల్ లో ప్రశాంతంగా పదో తరగతి తెలుగు పరీక్ష

## ఒక్కరు గైర్హాజరు... కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు 144 సెక్షన్ అమలు.

**రెంజల్,మార్చి, 14 (ప్రజా జ్యోతి):**
రెంజల్ మండలంలో పదో తరగతి వార్షిక పరీక్షల తొలి రోజు తెలుగు పరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడిందని మండల విద్యాధికారి (ఎంఈఓ) కట్టా ఆంజనేయులు తెలిపారు. మండలంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 490 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా, అందులో 489 మంది పిల్లలు హాజరై,
పరీక్షకు ఒక విద్యార్థి గైర్హాజరయ్యారని తెలిపారు.
విద్యార్థులు ప్రశాంతంగా, నిబద్ధతతో పరీక్షలు రాయాలని ఎంఈఓ ఆంజనేయులు సూచించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు విద్యుత్, మంచినీరు, టాయిలెట్లు వంటి సౌకర్యాలు కల్పించామని, అవసరమైనప్పుడు వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నారని తెలిపారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు 144 సెక్షన్ అమలు**

పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రెంజల్ ఎస్ ఐ చంద్రమోహన్ తెలిపారు. శనివారం మూడు పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి అవసరమైన భద్రతా చర్యలు తీసుకున్నామని చెప్పారు.
పరీక్షల సమయంలో కేంద్రాల పరిసరాల్లో 200 మీటర్ల పరిధిలో సెక్షన్ 144 అమలు చేస్తున్నామని, పరీక్షలు ముగిసే వరకు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని సూచించారు. పరీక్షల నిర్వహణ సజావుగా కొనసాగేందుకు పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

పరీక్షా కేంద్రాల్లో మొత్తం 696 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా, అందులో 357 మంది అబ్బాయిలు, 339 మంది అమ్మాయిలు ఉన్నారని చెప్పారు.
పరీక్షకు మోడల్ స్కూల్‌లో ఒక విద్యార్థి గైర్హాజరయ్యాడని తెలిపారు. సిరికొండ జెడ్పీ హైస్కూల్‌లో 156 మంది, మోడల్ స్కూల్‌లో 280 మందిలో 279 మంది, వాల్గొట్ కాలన్ కేంద్రంలో 111 మంది, కొండాపూర్ కేంద్రంలో 149 మంది విద్యార్థులు పరీక్ష రాశారని పేర్కొన్నారు.
విద్యార్థులు ప్రశాంతంగా, నిబద్ధతతో పరీక్షలు రాయాలని ఎంఈఓ రాములు సూచించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు విద్యుత్, మంచినీరు, టాయిలెట్లు వంటి సౌకర్యాలు కల్పించామని, అవసరమైనప్పుడు వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నారని తెలిపారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు 144 సెక్షన్ అమలు



పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిరికొండ ఎస్సై జె. రామకృష్ణ తెలిపారు. శనివారం నాలుగు పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి అవసరమైన భద్రతా చర్యలు తీసుకున్నామని చెప్పారు.
పరీక్షల సమయంలో కేంద్రాల పరిసరాల్లో 200 మీటర్ల పరిధిలో సెక్షన్ 144 అమలు చేస్తున్నామని, పరీక్షలు ముగిసే వరకు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని సూచించారు. పరీక్షల నిర్వహణ సజావుగా కొనసాగేందుకు పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని ఎస్సై తెలిపారు.

# ఇస్రోజీవాడి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన హౌసింగ్ డీఈ సుభాష్







**కామారెడ్డి రూరల్, మార్చి 14 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను హౌసింగ్ శాఖ డీఈ సుభాష్ శనివారం పరిశీలించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న పలు ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ చిందం మల్లేష్, గ్రామపంచాయతీ సెక్రటరీ కల్పనతో కలిసి ఇండ్ల నిర్మాణ స్థలాలను పరిశీలించి పనుల పరిస్థితిని వివరంగా తెలుసుకున్నారు. లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకం ద్వారా వారికి అందుతున్న సాయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా జరగాలని హౌసింగ్ డీఈ సుభాష్ సూచించారు. ఇండ్ల నిర్మాణంలో ఉపయోగిస్తున్న ఇసుక, సిమెంట్, ఇటుకలు వంటి నిర్మాణ సామగ్రి నాణ్యతను పరిశీలించి పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా పనులు ఆలస్యం అయితే వెంటనే చర్యలు తీసుకుని పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వం పేద మరియు నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గృహ రహిత కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో ఇంకా ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉన్నాయా అని గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట అధికారుల సహకారంతో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ సిబ్బంది లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు అందిస్తూ పనులు సక్రమంగా జరిగేలా చూడాలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం విజయవంతం కావాలంటే లబ్ధిదారులు, అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని హౌసింగ్ డీఈ సుభాష్ తెలిపారు. గ్రామంలో అన్ని లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకుని మంచి నివాస సౌకర్యాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి ఎఫెక్ట్... కదిలిన విద్యుత్ శాఖ

### -ఇస్రోజీవాడి గ్రామానికి చేరుకున్న అధికారులు

### - సమస్యల పరిష్కారానికి హామీ

**కామారెడ్డి రూరల్ మార్చి 14 ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నెలలుగా కొనసాగుతున్న సమస్యలపై ఇటీవల వెలువడిన వార్తకు స్పందనగా విద్యుత్ శాఖ అధికారులు గ్రామానికి చేరుకొని పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురించడంతో విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తమై వెంటనే స్పందించారు.

ఈ సందర్భంగా విద్యుత్ శాఖకు చెందిన డిఈ, సీనియర్ లైన్ఇన్స్పెక్టర్, లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్ తదితర అధికారులు గ్రామానికి వచ్చి సమస్యలను పరిశీలించారు. గ్రామంలోని కొన్ని ఇళ్లపై నుండి ప్రమాదకరంగా వెళ్తున్న విద్యుత్ లైన్లను అలాగే కొంతకాలంగా సరిగా పనిచేయని ట్రాన్స్ఫార్మర్ పరిస్థితిని అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. గత రెండు మూడు నెలలుగా ఈ సమస్యలపై గ్రామ ప్రజలు పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని గ్రామస్తులు అధికారులకు తెలిపారు. ఇళ్లపై నుండి వెళ్తున్న విద్యుత్ లైన్లు ప్రమాదకరంగా మారాయని, ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ట్రాన్స్ఫార్మర్ సరిగా పనిచేయకపోవడం వల్ల గ్రామంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రైతులు, విద్యార్థులు, చిన్న వ్యాపారులు కూడా ఈ సమస్యల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందిస్తూ రెండు మూడు రోజుల్లో అవసరమైన మరమ్మతులు పూర్తిగా పూర్తి చేసి సమస్యను పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఇళ్లపై నుండి వెళ్తున్న విద్యుత్ లైన్లను సురక్షితంగా మార్చడం, అలాగే ట్రాన్స్ఫార్మర్కు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ పరిణామంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. తమ సమస్యను వెలుగులోకి తీసుకువచ్చి అధికారులను స్పందించేలా చేసిన ప్రజా జ్యోతి దినపత్రికకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే




గ్రామ ప్రజల సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేసిన గ్రామ సర్పంచ్కు కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

గ్రామ ప్రజల సమస్యలు త్వరలోనే పూర్తిగా పరిష్కారమవుతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చినప్పుడు అధికారులు వెంటనే స్పందించడం మంచి పరిణామమని గ్రామ పెద్దలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇకపై గ్రామంలో ఇలాంటి సమస్యలు మళ్లీ తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కూడా గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులను కోరారు.



# కామారెడ్డి ఔటర్ రింగ్ రోడ్డు కోసం కేంద్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యే



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 14. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి చుట్టూ ఔటర్ రింగు రోడ్డు నిర్మాణం 500 కోట్లతో, అలాగే సిఆర్ఐఎఫ్ (సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్టియర్ ఫండ్) కింద 50 కోట్ల నిధులు కేటాయించాలని కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ ని కలిసి విన్నవించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేయటం జరిగింది..గతంలో 550 కోట్ల రూపాయల వ్యయంతో 54 కిలోమీటర్ల పొడవు తో కామారెడ్డి చుట్టు ఔటర్ రింగు రోడ్డు విషయమై గతంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని కలసి స్థల పరిశీలన మరియు వ్యయం ప్రణాళికలు చేయాలని విజ్ఞప్తి చేసిన విషయాన్ని మళ్ళీ గుర్తు చేస్తూ నియోజకవర్గంలో ఉన్న ప్రధాన రహదారుల పొడిగింపు, అభివృద్ధి గురించి మరియు నూతన రహదారుల ఏర్పాటు గురించి సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్టియర్ ఫండ్ కింద లింగపూర్ నుండి టెక్రియల్ వరకు 50 కోట్ల నిధులు కేటాయించాలని మంత్రి కి విన్నవించినట్టు తెలిపారు. రింగు రోడ్డు పనుల ప్రణాళిక వేగవంతం చేయటానికి అధికారులకు ఆదేశించినట్టు, 50 కోట్ల నిధుల కేటాయింపు విషయమై కూడా సానుకులంగా స్పందించినట్టు తెలిపారు.

# పశువులకు గాలికుంటు' నివారణ టీకాలు



**డోంగ్లి మండలం మార్చి 14 (ప్రజాజ్యోతి)**
డోంగ్లి మండల కేంద్రంలోని పశువైద్య కేంద్రంలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. సర్పంచ్ రేఖా శివాజీ పటేల్, మండల పశువైద్యాధికారి డాక్టర్ వినీత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి సోకితే పాడి పశువుల పాల దిగుబడి గణనీయంగా తగ్గుతుందని, ఇది పాల ఎగుమతులపై ప్రభావం చూపుతుందన్నారు.

# మొదటి రోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

### - విద్యా శాఖ అధికారి రాజు

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 14. (ప్రజాజ్యోతి)**
శనివారం నుండి మొదలైన పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయని విద్యా శాఖ అధికారి తెలిపారు.

కామారెడ్డి జిల్లా పరిధిలో నిర్వహించిన పదో తరగతి (ఎస్ఎస్సి) పబ్లిక్ పరీక్షలలో జిల్లాలో మొత్తం 13,154 మంది విద్యార్థులు పరీక్షలకు కేటాయించబడగా, అందులో 13,117 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని. 37 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని,
పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సాఫీగా నిర్వహించబడ్డాయని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు.

# పవర్ సమస్యకు అడిషనల్ డీటీఆర్ ఏర్పాటు

**రాజంపేట, మార్చి 14 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలంలోని అరగొండ గ్రామం 1వ వార్డు, 2వ వార్డులో గత కొన్ని రోజులుగా విద్యుత్ లో పవర్ సమస్య తీవ్రంగా ఉండటంతో గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ ఎర్ర విక్రాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అడిషనల్ డీటీఆర్ ఏర్పాటు చేయించారు. దీంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్ర విక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యుత్ స్తంభాలు, తీగలు వంటి మౌలిక సదుపాయాలపై నిర్లక్ష్యం చూపిందన్నారు. తాను నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన కొద్ది రోజులలోనే గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారం, పారిశుద్ధ్య పనులు, విద్యుత్ స్తంభాలు మరియు తీగల మరమ్మతులు వంటి పనులను దశలవారీగా చేపడుతున్నామని చెప్పారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామ ప్రజలు సర్పంచ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుల రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ రాములు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## గాంధారిలో ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

### ఒక విద్యార్థి గైర్హాజరు

**గాంధారి, మార్చి 14 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మొదటి రోజు జరిగిన తెలుగు పరీక్షకు మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో అధికారులు అన్ని వసతులు ఏర్పాట్లు చేశారు.మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) శ్రీహరి తెలిపిన వివరాల ప్రకారం గాంధారి, పోతంగల్ కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన రెండు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 455 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 454 మంది హాజరయ్యారు. ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు తెలిపారు.పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా



తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. పరీక్షలు పారదర్శకంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు.

# మొదటి రోజు పది పరీక్షలు ప్రశాంతం

### – ఎంఈఓ ఆనంద్ రావు

**రామారెడ్డి మార్చ్ 14 (ప్రజాజ్యోతి)**



రామారెడ్డి మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులు 531 మంది విద్యార్థుల కు గాను రెడ్డిపేట్ పరీక్షా కేంద్రంలో ఇద్దరు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారు.రామారెడ్డి హై స్కూల్ నుండి 196 మంది విద్యార్థులు, జడ్పీహెచ్ఎస్ ఉప్పల్వాయి 173 మంది విద్యార్థులు, జడ్.పి.హెచ్.ఎస్ రెడ్డిపేట్ 162 విద్యార్థుల కు గాను మొదటి రోజు తెలుగు పేపర్ కు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన సమయానుసారాం, పరీక్షల సమయం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయి, మండల విద్యాధికారి ఆనంద్ రావు పర్యవేక్షణలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం జరిగింది. మొదటిరోజు పరీక్షలకు మండల తహసిల్దార్




ఉమలత పర్యవేక్షించడం జరిగింది. అదేవిధంగా స్పెషల్ ఫ్లయింగ్ స్క్వాడ్ రామారెడ్డి సెంటర్, ఉప్పల్వాయి సెంటర్ లను విజిట్ చేయడం జరిగింది. విద్యార్థులు అధైర్య పడకుండా పది పరీక్షలు ఎలాంటి మాస్ కాపింగ్ జరగకుండా బందోబస్తును స్థానిక ఎస్సై పి. రాజశేఖర్ వారి సిబ్బందితో పరీక్షా సెంటర్ లను పర్యవేక్షించారు.మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఎంఈఓ ఆనంద్ రావు తెలిపారు.

## నేషనల్ వాలీబాల్ పోటీలకు నాగ్లూర్ విద్యార్థి ఎంపిక

**గాంధారి, మార్చి 14 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం నాగ్లూర్ గ్రామానికి చెందిన విద్యార్థి సి.హెచ్. చరణ్ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం విశేషం. ఈ నెల 19న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్‌లో నిర్వహించనున్న నేషనల్ వాలీబాల్ పోటీలకు హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయం తరఫున ఆయన ఎంపికయ్యాడు.చరణ్ తండ్రి నాగ్లూర్ సాయిలు తెలిపిన వివరాల ప్రకారం, 2014లో అప్పటి ఎంపీ బీబీ పాటిల్ సిఫారసుతో చరణ్‌కు హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశం లభించింది. అప్పటి నుండి క్రీడలలో ప్రతిభ కనబరుస్తూ ప్రస్తుతం జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని ఆయన తెలిపారు.గ్రామానికి చెందిన విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## నీటి కుండి కి మరమ్మత్తులు



**రామారెడ్డి మార్చ్ 14 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని గత కొన్ని సంవత్సరాల క్రితం చింతలకుంట చెరువులో నిర్మించిన నీటి కుండి శిథిలవస్థలో ఉండగా అయితే ఈ యొక్క కుండి మరమ్మత్తులను శనివారం ఉప సర్పంచ్ నవీన్, వార్డు మెంబర్ హరీష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించడం జరిగింది. ఆ యొక్క కుండీకి సంబంధించిన నీటి నిలువ కొరకు మరమ్మత్తులు చేయించి ప్రజలకు సద్వినియోగం అయ్యే విధంగా మరమ్మత్తులు చేయించడం జరుగుతుందని ప్రజల సౌకర్యార్థం ఈ యొక్క వాటర్ కుండీ అందరికీ అవసరం ఉంటుందని ఈ యొక్క వేసవి ఎండల దృశ్య ప్రజలకు, పశు వులకు, ఈ కుండీ ద్వారా వాటర్ సద్వినియోగం జరుగుతుందని పాలకవర్గం తక్షణమే మరమ్మత్తులను చేయించడం జరుగుతుందని తెలిపారు.

## అక్రమ రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**నాగిరెడ్డిపేట్,మార్చి14(ప్రజాజ్యోతి):**

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై భార్గవ్ తెలిపారు.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం వేకువజామున లింగంపేట్ మండలంలోని ఎక్కపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు లింగంపేట్ వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండటంతో బొల్లారం గ్రామశివారులో పోలీసులు పట్టుకుని నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఎస్సై తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ నేనావత్ రవి,మాలోత్ శ్రీను ఇద్దరిపై కేసు నమోదు చేసి చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## బైక్ ప్రమాదంలో గాయపడిన యువకుడిని పరామర్శించిన లబనా సమాజ్ అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్

**గాంధారి, మార్చి 14 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ బాలాజీ ఇంజనీరింగ్ వర్క్స్ యజమాని మంజ సూరత్ రామ్ కుమారుడు మంజ రాజ్ కుమార్ ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడ్డాడు. చికిత్స కోసం మనోరమ ఆసుపత్రిలో చేరి వైద్యం పొందిన అనంతరం డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్నాడు.ఈ విషయం తెలిసిన వెంటనే లబనా సమాజ్ అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ ఆయనను ఇంటికి వెళ్లి పరామర్శించారు. ధైర్యం చెబుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు లబనా సమాజ్ నాయకులు పాల్గొన్నారు.



# ఆందోళన వద్దు ...జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

## -ఎన్ ఫోర్స్మెంట్ డిప్యూటీ తహశీల్దార్ సురేష్

**నాగిరెడ్డిపేట్,మార్చి14(ప్రజాజ్యోతి):**
జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరతలేదని ఎన్ ఫోర్స్మెంట్ డిప్యూటీ తహశీల్దార్ సురేష్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు నాగిరెడ్డిపేట్ మండలంలో హోటల్స్ లో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు గృహ సిలిండర్ల కొరత ఉండద్దనే సదుద్దేశ్యంతో మండలంలోని రాఘవపల్లి గేటు నుంచి మాల్తుమ్మెద గేటు వరకు ఉన్న వాణిజ్య దుకాణాలను తనిఖీ చేశామని,ఈ తనిఖీల్లో 10 గృహ సిలిండర్లు ఉపయోగించడంతో వాటిని సీజ్ చేసి 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎన్ ఫోర్స్మెంట్ డిప్యూటీ తహశీల్దార్ సురేష్ అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో సిలిండర్ల నిల్వలు ఉన్నాయని, ఎలాంటి అపోహలు పడవద్దని,వదంతులు నమ్మవద్దని సూచించారు.గృహ వినియోగదారులు తమ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు.గ్యాస్ ఏజన్సీలు గ్యాస్ సిలిండర్లను పక్కదారి



పట్టించవద్దని,బ్లాక్ దందా చేయవద్దని సూచించారు.సిలిండర్ పక్కదారి పట్టినా,బ్లాక్ దందా చేసినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# బాన్సువాడ ప్రెస్ కాలనీ దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు

## - నిందితుడు దండగుల ఎల్లప్ప అరెస్ట్: రూ.45 వేల నగదు, ట్యాబ్ స్వాధీనం
## -అర్ధరాత్రి తనిఖీల్లో పట్టుబడ్డ పాత నేరస్తుడు: రిమాండ్‌కు తరలింపు.
## - బాన్సువాడ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

కామారెడ్డి ప్రతినిధి మార్చి 14. (ప్రజాజ్యోతి)
బాన్సువాడ పట్టణంలో ప్రెస్ కాలనీ దొంగతనం కేసును బాన్సువాడ పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, విట్టల్ రెడ్డి పర్యవేక్షణలో క్షేత్రస్థాయిలో నిఘా పెంచిన బాన్సువాడ పోలీసులు, పక్కా వ్యూహంతో పాత నేరస్తుడిని అదుపులోకి తీసుకుని కటకటాల వెనక్కి నెట్టారు. నిందితుడి వద్ద నుండి దొంగిలించిన నగదుతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులను రికవరీ చేసి, బాధితులకు అండగా నిలిచారు.బాన్సువాడ పట్టణంలోని ప్రెస్ కాలనీకి చెందిన పట్లోళ్ల సుగుణ భర్త హనుమంత్ రెడ్డి 2025 ఆగస్టు 2వ తేదీన తమ ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్లారు. అనంతరం ఆగస్టు 7వ తేదీన తిరిగి ఇంటికి వచ్చి చూడగా, గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న రూ.2,50,000 నగదును దొంగిలించినట్లు గుర్తించారు. ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బాన్సువాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
శనివారం మార్చి 14వ తేదీ అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో తాడుకోలు శివాజీ చౌరస్తా సమీపంలో నిందితుడు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. విచారించగా



తాను ప్రెస్ కాలనీలో దొంగతనం చేసినట్లు అంగీకరించాడు. దొంగిలించిన రెండున్నర లక్షల రూపాయలలో 45 వేల రూపాయల నగదును మరియు ఒక శాంసంగ్ ట్యాబ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
నిందితుడు వివరాలు:
ఛా-1: దండుగుల ఎల్లప్ప తండ్రి పేరు చిన్నయ్య వయసు 40, సంవత్సరాలు నివాసం దాల్మాల్గుట్ట బాన్సువాడ.
స్వాధీనం చేసిన వస్తువులు:
1. 45 వేల రూపాయలు , 2. శాంసంగ్ ట్యాబ్
పోలీసులు నిందితుడుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.
ఇట్టి కేసును ఛేదించి, నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన బాన్సువాడ ఎస్.హెచ్.ఓ శ్రీధర్ మరియు హెడ్ కానిస్టేబుల్ సి కుమార్, కానిస్టేబుల్ అశోక్, పండురంగం ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

# ఎం జి పి ఎస్ స్కూలుకు ఫైర్ సేఫ్టీ అందజేసిన మియాపురం శశాంక్

**బాన్సువాడ ఆర్ సి / బీర్కూర్, మార్చ్ 14 (ప్రజా జ్యోతి)**
బీర్కూర్ మండల కేంద్రంలోని ఎం.జి.పి.ఎస్ పాఠశాలకు భద్రతా దృష్ట్యా ఫైర్ సేఫ్టీ సిలిండర్‌ను బీర్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, యువ నాయకుడు మియాపురం శశాంక్ అందజేశారు. సుమారు రూ.5,000 విలువ గల ఫైర్ సేఫ్టీ సిలిండర్‌ను పాఠశాలకు డొనేట్ చేయడం ద్వారా విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివ మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత కోసం అవసరమైన ఫైర్ సేఫ్టీ సిలిండర్‌ను అందజేసిన మియాపురం శశాంక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యాసంస్థల అభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రఘు, యువకులు బాలకృష్ణ, అశోక్, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు



# నేరల్ తాండ నూతన శ్రీ జగదాంబ దేవి, శ్రీ సంత్ సేవాలల్ మహారాజ్ మందిర నిర్మాణానికి విరాళం



**గాంధారి, మార్చి 14 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని నేరల్ తాండ శ్రీ జగదాంబ దేవి, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, శ్రీ రామ్ రావు మహారాజ్ నూతన మందిర నిర్మాణానికి గాంధారి మాజీ వైస్ ఎంపీపీ భజన్ లాల్ తన వంతుగా మొదటి విరాళంగా శనివారం రోజు రూ.50,000 అందజేశారు. అదనంగా ఒక లారీ ఇసుకను కూడా పంపిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ఉపసర్పంచ్ రాథోడ్ నెహ్రూ, రాథోడ్ సుభాష్, రాథోడ్ జైరామ్, మెంబర్ బస్సి ఇందల్ సింగ్, తిప్పరం తండా సర్జన్, రాథోడ్ లాలు, సుధార్, ప్రేమ్ దాస్, నాగు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న ఉపాధి హామీ పనులు



**సదాశివనగర్, మార్చి 14 (ప్రజా జ్యోతి)**
సదాశివనగర్ మండల వ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పల్లెల్లో ఊపందుకుంది.
కూలీల వలసలను నిరోధించేందుకు ఉన్న ఊరిలోనే పనులు కల్పిస్తుంది పల్లెల్లో కూలీల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది ఉపాధి హామీ పథకం కూలీలకు ఆసరాగా నిలుస్తుంది సదుద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోంది.పంట పొలాలు చదును చేయడం,చెరువులు, కుంటలు,బావుల్లో పూడిక తొలగించడం, వ్యవసాయ క్షేత్రాలకు రహదారులు వేయడం,హరితహారంలో మొక్కలు నాటడం,వాటికి కంచె లు ఏర్పాటు చేయడం వంటి తదితర పనులు కొనసాగుతున్నాయి.

# ప్రమాదవశాత్తు మంజీరాలో పడి ఒకరి మృతి



**నాగిరెడ్డిపేట్,మార్చి14(ప్రజాజ్యోతి):**
ప్రమాదవశాత్తు మంజీరా వాగులో పడి నీటమునిగి ఒకరు మృతి చెందిన ఘటన నాగిరెడ్డిపేట మండలంలోని ఛీనూర్ గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రంగీ యేసయ్య(44) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడని,శనివారం మధ్యాహ్నం గ్రామా శివారులో గల మంజీరా నదిలో వ్యవసాయ నీటి కోసం ఉంచిన బోరు మోటారును పైకి తీసేకందుకు మంజీరా నది వద్దకు వెళ్లాడని,మోటారును తీసే క్రమంలో నదిలోని నీటిలో పడిపోవడంతో నీటమునిగి ఊపిరాడక మృతి చెందినట్లు మృతుడి భార్య పద్మ ఫిర్యాదులో పేర్కొన్నారు.భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మల్లాపూర్ గ్రామపంచాయతీ జమా ఖర్చులపై వివాదం

## గ్రామసభ తీర్మానంపై సంతకాలకు గ్రామస్తుల నిరాకరణ

**బాన్సువాడ ఆర్‌సి, మార్చి 15 (ప్రజా జ్యోతి)**

బీర్కూరు మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీలో జమా ఖర్చుల నిర్వహణపై వివాదం నెలకొంది. గ్రామసభలో ఖర్చుల వివరాల్లో పారదర్శకత లేదని ఆరోపిస్తూ గ్రామస్తులు తీర్మానంపై సంతకాలు చేయడానికి నిరాకరించారు. గ్రామసభ జరిగినప్పటి నుంచి దాదాపు 15 రోజులు గడిచినా ఇప్పటివరకు గ్రామస్తులు సంతకాలు చేయకపోవడం గమనార్హం.

గ్రామస్థుల సమాచారం మేరకు, సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత రెండు సంవత్సరాలుగా స్పెషల్ ఆఫీసర్, గ్రామ సెక్రటరీ ఆధ్వర్యంలో జరిగిన జమా ఖర్చులకు సరైన బిల్లులు లేవని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసభలో సెక్రటరీ తీర్మాన బుక్‌లో పూర్తి వివరాలు చూపకుండా తెల్ల కాగితాలపై ఖర్చుల వివరాలు రాసి చూపించడానికి ప్రయత్నించారని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రశ్నించడంతో జెసిబి పనుల ఖర్చులో రూ. 62,000 నమోదు చేయడం పొరపాటు జరిగిందని సెక్రటరీ ఒప్పుకున్నారని వారు తెలిపారు. దీంతో గ్రామసభలో ఉద్రిక్తత నెలకొంది.

ఇక గ్రామ సెక్రటరీ బర్త్ సర్టిఫికెట్ ఇవ్వడానికి రూ. 900 వసూలు చేసినట్లు గ్రామస్తులు ఆరోపించారు. దీనికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. అలాగే మల్లాపూర్ గ్రామానికి చెందిన సీతారామయ్య పేరిట గ్రామపంచాయతీకి దానం చేసిన ట్రాక్టర్ ట్రాలీని గ్రామ అభివృద్ధి పనులకు ఉపయోగించకుండా, కొంతమంది వ్యక్తిగత కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ప్రజా ప్రతినిధి చెప్పినట్లే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. మల్లాపూర్ గ్రామపంచాయతీలో జరిగిన జమా ఖర్చుల పూర్తి వివరాలు, ఆడిట్





నివేదికలు, ప్రభుత్వం ద్వారా వచ్చిన ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మరియు ఇతర ప్రత్యేక నిధుల వివరాలను పారదర్శకంగా వెల్లడించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై పై అధికారులతో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఇస్రోజీవాడి అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు టీకాల కార్యక్రమం

**కామారెడ్డి రూరల్ మార్చి 14 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఈరోజు చిన్నారులకు టీకాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పుట్టిన శిశువుల నుండి 6 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న పిల్లలకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో టీకాలు (ఇంజక్షన్లు) అందజేశారు. చిన్నారులు ఆరోగ్యంగా ఎదగడానికి టీకాలు ఎంతో ముఖ్యమని వైద్య సిబ్బంది తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రతి నెల మూడవ శనివారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు టీకాలు వేయడం జరుగుతుందని ఆరోగ్య శాఖ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పిల్లల ఆరోగ్య పరిరక్షణపై సూచనలు ఇచ్చి, అన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు సమయానికి టీకాలు వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ కవిత, ఆశా వర్కర్లు కల్పన, సావిత్రి, అంగన్వాడి టీచర్లు కృప, భాగ్య, గ్రామ మహిళలు, తల్లిదండ్రులు మరియు చిన్నారులు పాల్గొన్నారు. గ్రామంలోని చిన్నారుల



ఆరోగ్యాన్ని కాపాడటానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని గ్రామ ప్రజలు తెలిపారూ

# గ్రామపంచాయతీల పర్యవేక్షణ

- జిల్లా కలెక్టర్ ఆదేశాలతో
- "99 రోజుల కార్యచరణ ప్రణాళిక"లో భాగంగా
- గ్రామ పంచాయితీల పనితీరును పర్యవేక్షణ డి.ఎల్.పి.ఓ శ్రీనివాస్



**కామారెడ్డి (ఆర్ సి) మార్చి 14, భిక్కనూరు (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ ఆదేశాలతో "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా" కామారెడ్డి జిల్లాలోని భిక్కనూరు మండలం, ఉగ్రవాయి గ్రామ పంచాయితీలను డిఎల్పిఓ శ్రీనివాస్ సందర్శించాడు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీలు నిర్వహిస్తున్న నర్సరీలలో మెయింటెనెన్స్ పనులను గుర్తించి గ్రీన్ షెడ్ ఏర్పాటు చేయడం, ఖాళీగా ఉన్న బ్యాగులలో విత్తనాలు నాటడం వంటి పనులు చేయాల్సిందిగా సిబ్బందికి సూచించాడు. భిక్కనూరు గ్రామపంచాయతీలో షెడ్ నెట్ ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ కి సూచించడం



జరిగింది. అదేవిధంగా గ్రామాలలో ఉన్న వీధి కుక్కలను సర్వే ద్వారా గుర్తించి, వాటికి వ్యాక్సినేషన్ చేయించడం, స్టెరైజేషన్ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే నేషనల్ హైవే 44 - 161 రహదారులపై ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించే కార్యక్రమం కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు రాజ్ కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

- పకడ్బందీగా మొదటి పరీక్ష నిర్వహణ
- 100% హాజరైన విద్యార్థులు
- సుడిగాలి పర్యటన చేసిన మండల విద్యాధికారి రాజగంగారెడ్డి



**కామారెడ్డి (ఆర్ సి)మార్చ్14,భిక్కనూరు (ప్రజా జ్యోతి)**

పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా అమలు చేశారు. భిక్కనూరు మండలం లోని అన్ని గ్రామాల్లోని 663 పదవ తరగతి విద్యార్థులు సంపూర్ణంగా హాజరై మొదటి పరీక్షను రాశారు. అన్ని పరీక్ష కేంద్రాలను మండల విద్యాధికారి రాజగంగారెడ్డి పర్యవేక్షించారు.

# 99 రోజుల్లో ప్రగతిపథంలో జిల్లా

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 లో భాగంగా
- మున్సిపాలిటీ సిబ్బందిని అప్రమత్తం చేసిన అసిస్టెంట్ ఇంజనీర్
- వేణు ప్రసాద్





**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 14 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని ఎం.వి.ఆర్ నర్సరీ, భవాని నగర్ నర్సరీలను మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ వేణు ప్రసాద్, అగ్రికల్చర్ ఇన్చార్జ్ అక్తార్ హుస్సేన్ పాల్గొన్నారు. నర్సరీలలో పెంచబడుతున్న మొక్కలను పరిశీలించారు. అనంతరం గోదావరి జలాల ఫిల్టర్ బిద్దను సందర్శించి నీటి సరఫరా పై ఫిల్టర్ బెడ్ సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఫిల్టర్ బెడ్ లో నీటి సరఫరా చేయు మోటర్ పంపు ఒకటి పని చేయకపోవడాన్ని పరిశీలించి వెంటనే రిపేర్ చేయించాలని, ఈ వేసవిలో నీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టవలసిందిగా అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించడం జరిగింది. దీంతో జిల్లా మున్సిపల్ సిబ్బంది రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు తక్షణ చర్యలు తీసుకునేందుకు అప్రమత్తంగా ఉన్నారు.

# పారిశుధ్యం పై అవగాహన

**సదాశివనగర్, మార్చి 14 (ప్రజాజ్యోతి)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కుప్రియాల్ గ్రామంలో పరిశుద్ధ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని కార్మికులచే నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ రాజమణి-సాయిలు ఎంపీడీవో సంతోష్ కుమార్. గ్రామ పాలకవర్గ సభ్యులు పరిశుద్ధంపై కాలనీవాసులకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు మీ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రం ఉంచుకోవాలని ఎంపీడీవో సంతోష్ కుమార్. సూచించారు.



# కల్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) మార్చ్. 14**

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కేఎన్ఆర్ గార్డెన్లో పలు మండలాల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎంతోమంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించడం జరిగిందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల పక్షాన ఉంటూ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ సాంక్షన్ అయిన లబ్ధిదారులకు వారి యొక్క పేర్లు గౌసియా. నసీం బేగం. పిల్లి సుకన్య. తొగరి ఎల్లవ. + గంగాధర్ అందించడం అయినది ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సుదర్శన్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరు నవీన్ గౌడ్,సర్పంచులు గంగారం. తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ సంగీత దిలీప్, లబ్ధిదారురాలు ఎల్లవ్వ,సర్పంచులు,ఉప సర్పంచ్లు నాయకులు మాజీ సర్పంచ్ ఆర్పెల్లి దశరథ్,కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిరికొండలో ప్రారంభమైన వరి కోతలు

**నిజామాబాద్ రూరల్: మార్చి, 14 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలో రబీ సీజన్ వరి పంట కోతలు ప్రారంభమయ్యాయి. ఈ సీజన్లో మండల వ్యాప్తంగా సుమారు 25 నుండి 26 ఎకరాల్లో వరి సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ముందుగా నాట్లు వేసిన రైతుల పంటలు కోతకు రావడంతో శుక్రవారం నుంచి కోతలు ప్రారంభమయ్యాయి.ఇక ఈ నెల 15వ తేదీ నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, రైతులు కోసిన వరి ధాన్యాన్ని రక్షించుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి టి. నర్సయ్య సూచించారు. కోత చేసిన ధాన్యాన్ని పొలాల్లో ఎక్కువసేపు ఉంచకుండా సురక్షిత ప్రదేశాలకు తరలించుకోవాలని రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు.అకాల వర్షాలు పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.



# వ్యవసాయ కార్మికుల ఉద్యమ బలోపేతానికి ఏఐపికెఎంఎస్ రాష్ట్ర మహాసభలు

**నిజామాబాద్ రూరల్: మార్చి, 14 (ప్రజా జ్యోతి)**

వ్యవసాయ కార్మికుల ఉద్యమాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికెఎంఎస్) తెలంగాణ రాష్ట్ర తొలి మహాసభలను ఈ నెల 24, 25 తేదీలలో కామారెడ్డిలో నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ తెలిపారు.

సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో మహాసభల పోస్టర్లను శనివారం ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయని విమర్శించారు. వ్యవసాయ రంగంలో యాంత్రికరణ పెరగడంతో కూలీలకు పనులు తగ్గి జీవనోపాధి సంక్షోభంలో పడుతున్నారని అన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. "వికసిత్ భారత్" అంటూ మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీల కోసం ప్రత్యేక పథకాలు చేపట్టడంలో విఫలమైందని పేర్కొన్నారు. తమ హక్కుల సాధన కోసం వ్యవసాయ కూలీలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**కామారెడ్డిలో మహాసభలు:**

ఈ నెల 24న కామారెడ్డి విక్లీ మార్కెట్లో బహిరంగ సభతో మహాసభలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ సభకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పి. రంగారావు, నిజామాబాద్--కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి వి. ప్రభాకర్ తదితరులు ప్రసంగిస్తారని తెలిపారు.



అలాగే 25న మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపంలో ప్రతినిధుల సభ జరుగుతుందని చెప్పారు. ఈ సభను ఆర్థిక విశ్లేషకుడు డి. పాపారావు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. సమావేశాల్లో గత కార్యక్రమాలపై సమీక్ష, భవిష్యత్ కార్యాచరణ రూపకల్పన, నూతన కార్యవర్గం ఎన్నికలు జరుగుతాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, మండల నాయకులు ఎం. లింబాద్రి, ఈ. గంగాధర్, ఏఐపికెఎంఎస్ మండల నాయకులు కె. రామన్న, గట్టు కిరణ్, జె. రాజు, ఎస్.కె. రఫిక్, షేక్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసును వేగవంతం, సమగ్రంగా చేయాలి :ఏసిపి

**ధర్పల్లి: మార్చి/14(ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ సి పి బి. ప్రకాష్ ధర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 11నా జరిగిన సంఘటన కాంతామణి మహిళ హత్య కేసు సంబంధించిన సంఘటనా స్థలాన్ని స్వయంగా సందర్శించి ఘటనపై వివరాలు సేకరించారు. సంఘటనకు సంబంధించిన పరిస్థితులను పరిశీలించి, కేసు దర్యాప్తు వేగవంతంగా మరియు సమగ్రంగా కొనసాగించాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.అలాగే, ధర్పల్లి మండలం హోన్నజీపేట గ్రామంలో నమోదైన ఎస్సీ:ఎస్టీ చట్టం కింద కేసు విషయమై ఏసీపీ గ్రామాన్ని సందర్శించి బాధితులు మరియు గ్రామస్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కేసు దర్యాప్తు నిష్పక్షపాతంగా కొనసాగుతుందని చెప్పారు ఈ సందర్భంగా కేసులపై పూర్తి స్థాయి విచారణ జరుగుతుందని, చట్టానికి విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ బి. ప్రకాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ తో పాటుగా ధర్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ సి ఐ బిక్షపతి, ధర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ ఐ శ్రీనివాస్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# తాత్కాలిక రోడ్డుకు మరమ్మతులు చేయించిన సర్పంచ్

**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి న్యూస్) మార్చ్. 14**



ఇందల్వాయి మండల కేంద్రంలోని డబుల్ రైల్వే లైన్ పనులు జరుగుతున్నందున రైల్వే గేటును మూసివేశారు. దీంతో చుట్టుపక్కల గ్రామాల ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులకు గురవడంతో స్థానిక సర్పంచ్ చింతల కిషన్ ప్రత్యేక దృష్టి సాధించిరైల్వే బ్రిడ్జి కింది నుండి పైపు వేసి మోరం పోయించి రోడ్డుకు మరమ్మతులు చేయించారు. ద్విచక్ర వాహనదారుల ఇబ్బందులను తొలగించారు. దీంతో వాహనదారులు సర్పంచ్ చింతల కిషన్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నారు.

## పదో తరగతి పరీక్షలు ప్రశాంతం




**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్. 14**



ఇందల్వాయి మండల కేంద్రంలో శనివారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి మండలంలో ఇందల్వాయి గన్నారం ఎల్లారెడ్డిపల్లి సిర్నాపల్లి సెంటర్లలో 468 విద్యార్థిని,విద్యార్థులు గాను 468 మంది విద్యార్థినివిద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని మండల ఎంఈఓ గాయత్రి తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు మధ్యన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడినట్లయితే కఠినంగా వ్యవహరించి డిబార్ చేయడం జరుగుతుందని దీనినీ విద్యార్థిని,విద్యార్థులు గమనించాలని పేర్కొన్నారు.

# నర్సరీలో మొక్కలను పరిశీలించిన ఎంపీడీవో లక్ష్మారెడ్డి

**ధర్పల్లి:మార్చి /14 (ప్రజాజ్యోతి)**

ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తొమ్మిదవ రోజు ధర్పల్లి ఎంపీడీవో లక్ష్మారెడ్డి నర్సరీలో పెంచుతున్న మొక్కలను ఆయన పరిశీలించారు మొక్కలకు సరైన టైంలో నీరు అందిస్తే అది సరిగ్గా ఎదుగుతాయి నీడ ఏర్పాటు చేసి కలుపు మొక్కల్ని తీసేస్తుంటే అది సరిగా ఎదుగుతాయి అని అన్నారు వేసవి సమీపిస్తున్న తరుణంలో మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించి తగిన జాగ్రత్తలు తీసుకొని పెంచాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు



# ఎమ్మెల్యే భూపతి రెడ్డిని కలిసిన టీపీయూఎస్ ఉపాధ్యాయ సంఘం నేతలు

## పలు సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించాలని విన్నపం

**నిజామాబాద్ రూరల్: మార్చి, 14 (ప్రజా జ్యోతి)**

ఉపాధ్యాయుల సమస్యలను రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ టీపీయూఎస్ (తెలంగాణ ప్రోగ్రెసివ్ యూనియన్ ఆఫ్ టీచర్స్) ఇందూరు శాఖ నాయకులు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డిను శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏలు, పెన్షన్ సౌకర్యాలు వంటి పలు సమస్యలను వివరించారు. ఉపాధ్యాయుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి వేతన సవరణ చేపట్టడంతో పాటు పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, ఇతర సమస్యలను కూడా పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని ఉపాధ్యాయ సంఘం నేతలు ఎమ్మెల్యేను కోరారు.వారి వినతికి స్పందించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమస్యలను



పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు నల్ల కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూదన చారి, రాష్ట్ర సహాయ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బద్రీనాథ్తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ధర్పల్లి లో 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా కుక్కల నిర్మూలన



**ధర్పల్లి :మార్చి/ 14 (ప్రజా జ్యోతి)**

ధర్పల్లి మండల కేంద్రంలోకుక్కల నిర్మూలన కొరకు కుటుంబ నియంత్రణ ,ఏబిసి వ్యాక్సినేషన్ జరిగింది ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ధర్పల్లిలో కుక్కలకు సంతాన నిరోధక వ్యాక్సిన్ ఇచ్చినట్టు ఎంపీడీవో లక్ష్మారెడ్డి తెలిపారు కుక్కల బెడదను అరికట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఈరోజు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఫారెస్ట్ సిబ్బంది కి అవగాహన.





**కమ్మర్ పల్లి మార్చ్ 14,ప్రజా జ్యోతి.**

పూణేలోని టైగర్ రెస్క్యూ టీం, హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్ నుండి వెటర్నరీ డాక్టర్‌తో కలిసి కమ్మర్‌పల్లి రేంజ్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో అవగాహన సమావేశం నిర్వహించినట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి రవీందర్ తెలిపారు.రిజర్వ్ ఫారెస్ట్ లోపల లేదా వెలుపల టైగర్ మూవ్‌మెంట్ కనిపించినప్పుడు తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలు, టైగర్ మూవ్‌మెంట్‌ను ఎలా గుర్తించాలి, దాని స్థానాలను గుర్తించడం ద్వారా ట్రాప్ కెమెరాను ఎలా అమర్చాలి, టైగర్‌ను ఎలా ప్రశాంతపరచాలి, ప్రదేశాలను గుర్తించి పగ్ మార్క్‌లను ఎలా గుర్తించాలి మరియు పులి పశువులపై దాడి చేసినప్పుడు లేదా చంపినప్పుడు తీసుకోవలసిన తక్షణ ముందు జాగ్రత్త చర్యలు ఏమిటో వివరించారు. ఇంకా, రెస్క్యూ టీం గత (6) నెలల నుండి దానిపై పనిచేస్తున్నప్పుడు పులి ప్రవర్తన గురించి కూడా వివరించింది. ఇంకా, కమ్మర్‌పల్లిలోని రేంజ్ సిబ్బంది, సిరికొండ, ఇందల్వాయి రేంజ్‌ల సిబ్బంది మరియు బేస్ క్యాంప్ వాచర్లు ఈ అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారని తెలిపారు.

# గ్రామాలలో పశువులకు ఉచిత గాలికుంటూ నివారణ టీకాలు



**మోర్తాడ్ మార్చ్ 14 ప్రజా జ్యోతి)**

మోర్తాడ్ మండలంలోని డోంకల్ గ్రామంలో గల పశువులకు ఉచిత గాలికుంటూ నివారణ టీకాలను గ్రామ సర్పంచ్ అనిల్ రెడ్డి శనివారం ప్రారంభించారు ఉపసర్పంచ్ తీగల భూమారెడ్డిపాడి రైతులు తాటిపల్లి అనిల్, ప్రతాప్ రెడ్డి ఆలేటి రాజేశ్వర్ టి అశోక్ రెడ్డి టి గంగాధర్ బి మధుకర్ వి ప్రసాద్ మరియు పశువైద్య అధికారి డా గౌతమ్ రాజుసిబ్బంది తెసిమ్ పశువైద్య సహాయకుడు ప్రభాకర్ ప్రభాస్ పాల్గొన్నారు

# లబ్ధిదారునికి సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**కమ్మర్ పల్లి మార్చ్, 14,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండలం లోని ఉప్లూర్ గ్రామానికి చెందిన మేడిపల్లి ప్రకాష్ గౌడ్ లబ్దిదారునికి ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి మంజూరైన 72000 చెక్కును శనివారం గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు.సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు కి కృషిచేసిన బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్,,గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల రవీందర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ , వార్డు మెంబెర్లు సాదుల్లా ,అజయ్ గౌడ్ ,నాయకులు బద్దం తిరుపతి రెడ్డి , సుంకరి విజయ్ కుమార్, మారుపాక నరేష్,బండి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి రోజు ప్రశాంతం గా ముగిసిన పరీక్షలు.

**కమ్మర్ పల్లి మార్చ్ 14,ప్రజా జ్యోతి.**

పదవ తరగతి పరీక్షలు తొలి రోజు తెలుగు పరీక్ష నిర్వహించడం జరిగిందని మండలవిద్య అధికారి ఆంధ్రయ్య తెలిపారు. మండలం లోని 4 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగింది.మొత్తం 478 మంది విద్యార్థులకు 475 మంది విద్యార్థులు హాజరైనారు 3 విద్యార్థులకు పరీక్షకు మినహాయింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఉప్లూర్ గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ ..



**కమ్మర్ పల్లి మార్చ్ 14,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో ఉదయం ఉపాధి పనులను సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ పరిశీలించారు,ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులతో మాట్లాడుతూ సమయ పాలన పాటించి నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని తెలిపారు,ఎండలు ఎక్కువ ఉండటంతో కార్మికులకు భద్రత రక్షణ కోసం మంచి నీరు ,గ్లూకోస్ పౌడర్, నీడ కోసం టెంట్ అందుబాటులో ఉంచాలని,పనిచేసిన డబ్బులు కూడా సకాలంలో చెల్లించాలని ఉపాధి హామీ అధికారులకు తెలిపారు..ఈ కార్యక్రమంలో మెట్లు ,ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే భూపతి రెడ్డితో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం భేటీ

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల అంశంపై చర్చ

**నిజామాబాద్ రూరల్: మార్చి, 14 (ప్రజా జ్యోతి)**

ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గం శనివారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిసింది.ఈ సందర్భంగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు అంశంపై ఎమ్మెల్యేతో చర్చించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి, అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందేలా తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు తమ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కూడా ఆయన గుర్తు చేశారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడంతో జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి వాగ్మారే సుభాష్తో పాటు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



# కరణం నియోగ బ్రాహ్మణుల్లో ఐక్యతే అభివృద్ధికి మార్గం

## యాదగిరిగుట్టలో తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం



**నిజామాబాద్ రూరల్: యాదగిరిగుట్ట: మార్చి, 14 (ప్రజా జ్యోతి):** యాదగిరిగుట్టలోని రెడ్డి సంక్షేమ సంఘం ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణకు చెందిన మహిళా నాయకురాలు, సామాజిక కార్యకర్త, కవయిత్రి మరియు మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి ముఖ్యంగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరణం నియోగ బ్రాహ్మణ సమాజానికి గొప్ప చరిత్ర ఉందని, ఒకప్పుడు గ్రామాల్లో న్యాయం చెప్పే స్థాయిలో గౌరవం కలిగిన వర్గంగా నిలిచిందని పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం గ్రామాల్లో ఆ పరపతి కొంత తగ్గిపోయిందని, కొన్ని చోట్ల అవమానాలు ఎదుర్కొనే పరిస్థితులు కూడా వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు పులిలా జీవించిన మన సమాజం ఇప్పుడు పిల్లిలా బ్రతికే పరిస్థితి ఏర్పడిందని, దీనికి ప్రధాన కారణం మన మధ్య ఐక్యత లేకపోవడమేనని అన్నారు. ఒకరి బాధ అందరి బాధగా, ఒకరి విజయం అందరి విజయంగా భావించినప్పుడే సమాజం బలపడుతుందని చెప్పారు. ఈ సమావేశం కేవలం ప్రస్తుత తరానికి మాత్రమే కాకుండా భవిష్యత్ తరాలు ఇలాంటి కష్టాలు ఎదుర్కోకుండా ఉండాలనే సంకల్పంతో నిర్వహిస్తున్నదని తెలిపారు. మనం విడిపోయితే మన చరిత్ర మసకబారుతుందని, కలిసుంటే మళ్లీ ప్రకాశిస్తుందని అన్నారు. ఒక మహిళగా చెప్పేది ఒక్కటేనని, ఇంటిని నిలబెట్టేది మహిళ అయితే సమాజాన్ని నిలబెట్టేది ఐక్యతేనని పేర్కొన్నారు. మన సమాజంలో పెరుగుతున్న విభేదాలను గుర్తించి అందరిని ఒకే వేదికపైకి తీసుకురావడానికి రాష్ట్ర అధ్యక్షుడు బండారు రాం ప్రసాద్ రావు ఈ సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. వారి కృషి వల్లే అందరూ కలిసే అవకాశం లభించిందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చకిలం అనిల్ కుమార్, చందుపట్ల వెంకటేశ్వరరావుతో పాటు కరణం నియోగ బ్రాహ్మణ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. సమావేశం చివరలో "జై హింద్... జై తెలంగాణ" నినాదాలతో కార్యక్రమం ముగిసింది.

## హాస కొత్తూరు పంచాయతీ సిబ్బంది కి సన్మానం




**కమ్మర్ పల్లి మార్చ్ 14,ప్రజా జ్యోతి**
99 రోజుల ప్రణాళిక లో భాగంగాకమ్మర్ పల్లి మండలం హాస కొత్తూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల కు కిట్లను పంపిణీ చేసి సన్మాన కార్యక్రమం ను నిర్వహించిన ట్లు సర్పంచ్ రేవతి గంగా రెడ్డీ తెలిపారు. కార్యక్రమములో ఉప సర్పంచ్ శ్రీ ఏనుగు మనోహర్, పంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్ వార్డ్ సభ్యులు జుంబరత్ అశోక్ , రాధారపు గంగాధర్,కనక నర్సయ్య,కుందేటి శ్రీనివాస్ పసుల గంగు, కల్లెడ రాణి, కల్లెడ కాశవ్వా లు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ

## ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయి: ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్: మార్చి, 14 (ప్రజా జ్యోతి)**
సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. శనివారం డిచ్‌పల్లి మండలంలోని కేఎన్ఆర్ గార్డెన్‌లో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు మరియు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు, ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు. కార్యక్రమానికి ముందు ఇటీవల మరణించిన డిచ్‌పల్లి మాజీ ఎంపీపీ, పార్టీ సీనియర్ నాయకుడు కంచెట్టి గంగాధర్, అలాగే పార్టీ నాయకుడు ఇమ్మడి గోపి మృతికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రూ. 2,46,28,536 విలువైన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను 246 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, సిరికొండ మండలాలకు చెందిన లబ్ధిదారులు ఇందులో ఉన్నారు. అలాగే రూ. 7,65,00,000 విలువైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను 153 మంది లబ్ధిదారులకు అందజేశారు. డిచ్‌పల్లి, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వంటి పథకాలను మహిళల పేరిట అందిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించిందని, రాజ్యాంగాన్ని గౌరవిస్తూ అన్ని మతాలను సమానంగా చూసే పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని, రానున్న మూడేళ్లలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయనున్నామని తెలిపారు. ప్రజలు ఆశీర్వదించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డిచ్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మునిపెల్లి సాయిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, యువ నాయకులు ఉమ్మాజీ నరేష్, హన్మండ్లు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





**మెండోరా:మార్చి /14 (ప్రజా జ్యోతి):**
బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మెండోరా మండలంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు.

పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ప్రశాంత్ రెడ్డి అని కొనియాడారు. ఆయన నాయకత్వంలో బాల్కొండ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ఎమ్మెల్యేకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని అర్చన చేయించారు. అనంతరం హనుమాన్ స్వాములకు అరటిపండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలనీలో నీటి ఎద్దడిని తీర్చిన సర్పంచ్.

**రెంజల్, మార్చ్ 14(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండల కేంద్రంలోని ఒకటి మరియు ఎనిమిదవ వార్డులో సర్పంచ్ తిరుపతిలలితబుజ్జి ఆధ్వర్యంలో నూతనంగా బోర్లను వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లలితబుజ్జి మాట్లాడుతూ గ్రామంలో గల ఒకటి మరియు 8వ వార్డులో నీటి సమస్య ఉందని గ్రహించి నీటి సమస్య యొక్క శాశ్వత పరిష్కారం కొరకు రెండు వార్డులలో కొత్త బోర్లను వేయించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మానసరాకేష్ రెడ్డి,గ్రామ పెద్దలు అమ్రాజీ శేఖర్, తిరుపతి గంగాధర్, రొయ్యల రెడ్డి,కానాపురం రమేష్, కాస్ప పోతన్న, రవి,సాయిరెడ్డి, శ్రీధర్, నవీన్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## యువత మేలుకో... గంజాయి మానుకో

### సిరికొండ మండల్ రీల్స్ ఛాలెంజ్‌కు హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ శ్రీకారం

నిజామాబాద్ రూరల్: మార్చి, 14 (ప్రజా జ్యోతి)
యువతలో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు గంజాయి వంటి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు "సిరికొండ మండల్ రీల్స్ ఛాలెంజ్ -- యువత మేలుకో, గంజాయి మానుకో" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ నిర్వహిస్తోంది.

ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అయినాల శ్రీకాంత్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా మండలంలోని అన్ని గ్రామాల యువతకు తమ ప్రతిభను ప్రదర్శించే మంచి అవకాశం లభిస్తుందని తెలిపారు. యువకులు తమ గ్రామాల సామాజిక, సాంస్కృతిక సంప్రదాయాలు, పల్లె జీవన విధానం, గ్రామ అభివృద్ధి వంటి అంశాలపై వీడియో రీల్స్ రూపొందించి పోటీలో పాల్గొనవచ్చని చెప్పారు. గ్రామాల అందాలు, రైతులు--పంటలు, ఆలయాలు, సంప్రదాయాలు, పండుగలు వంటి ప్రత్యేకతలను వీడియోల రూపంలో చూపిస్తూ తమ గ్రామాన్ని ప్రపంచానికి పరిచయం చేసే అవకాశాన్ని ఈ కార్యక్రమం కల్పిస్తుందని వివరించారు.

పోటీ నిబంధనల ప్రకారం వీడియో రీల్ 5 నిమిషాలకు మించకూడదని, అలాగే వీడియోలో గంజాయి వంటి మత్తు పదార్థాలను అరికట్టే సందేశంతో పాటు గ్రామ అభివృద్ధి, సంప్రదాయాలు, రైతులు--పంటలు వంటి అంశాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రఖ్యాత న్యాయనిర్ణేతల పరిశీలన ఆధారంగా ఉత్తమ వీడియోలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ ప్రతిభను సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రదర్శించాలని ఆయన పిలుపునిచ్చారు.

